


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 2 మార్చి 2026 4 పేజీలు


# స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

**- ఎల్లవేళల అందుబాటులో ఉంటాం - పట్టణాల సమస్యల పరిష్కారం ప్రాధాన్యం**

**- కామారెడ్డి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మేయర్, చైర్ పర్సన్,కౌన్సిలర్ల కు ఘన సన్మానము**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యాక స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలనీ ప్రజలకు సేవ చేయడం లోనే సంతోషం ఉందని నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి కరాటే రమేష్ ముదిరాజ్ అన్నారు. నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి రమేష్, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, నిజామాబాద్ కార్పొరేటర్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు, బాన్సువాడ, ఎల్లారెడ్డి కౌన్సిలర్లకు ఆదివారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మాన సభలో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ ప్రజలకు పట్టణవాసుల కు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయ డంలో సంతోషం ఉందన్నారు. నిజామా బాద్ కామారెడ్డి పట్టణాల సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యమిస్తామన్నారు. సమాజ సేవ చేసే వారికి ఓటమి ఉండదన్నారు. రూపాయి ఖర్చు లేకుండా సేవ చేయడంతో మేయర్ పీఠం ముది రాజ్ బిడ్డగా అవకాశం వచ్చిందని నిజామాబాద్ మేయర్ ఉమారాణి కరాటే రమేష్ అన్నారు. సేవ చేయడం ఆపదలో (మిగతా 2లో)




### బాధితుడి వద్దకే చేరి

# ఎఫ్ఐఆర్ నమోదు

**- ప్రజల భరోసాను బలోపేతం చేస్తున్న కామారెడ్డి జిల్లా పోలీసులు**

**- సంఘటన స్థలంలోనే, ఆస్పత్రిలోనే ఫిర్యాదు స్వీకరణ**

**- వేగవంతమైన పోలీస్ సేవలు**

**- బాధితుల ఇబ్బందులను అర్థం చేసుకుని స్పందించడం**

**- సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్ లక్ష్యం**

**- జిల్లా ఎస్పీ. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజలకు మరింత చేరువగా ఉండి, బాధితులకు తక్షణ న్యాయం అందించాలనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా పోలీసులు 'సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్' విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, పోలీసులు స్వయంగా సంఘ టన స్థలానికి లేదా (మిగతా 2లో)






### యూరియా కోసం రైతులు

# గ్రామాల మధ్య చిచ్చు

**సూర్య రెంజల్**

వరి పంటను పండించుకునేందుకై యూరియా అవసరం కావడంతో ప్రభుత్వం యూరియాను ఆన్లైన్ విధానం చేయడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. యూరియా ఆన్లైన్ విధానం కావడంతో రైతులకు మరియు గ్రామాల మధ్య చిచ్చు పెడుతుంది. రెంజల్ మండల కేంద్రానికి చెందిన రైతులు, ఆదివారం మండల పరిధిలోని దూపల్లి సొసైటీలో యూరియా అందుబాటులో ఉందని ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఉండడంతో పలువురు రైతులు ఆన్లైన్లో దూపల్లి సొసైటీలో నమోదు చేసుకున్నారు. యూరియాను తీసుకురావడానికి సొసైటీ కి వెళ్లడంతో గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ గ్రామానికి యూరియా రాలేదని పక్క గ్రామమైన మీకు ఎందుకు ఇవ్వాలంటూ గొడవకు దిగారని, కార్యదర్శిని భయానికి గురి (మిగతా 2లో)



### 178 మంది లబ్ధిదారులకు

# కళ్యాణలక్ష్మి- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి 178 మందికి కళ్యా ణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మొత్తంరూ.1,78,20,648 విలువైన చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. బాన్సువాడ పట్టణం, బాన్సువాడ గ్రామీణ, నసురుల్లా_బాద్, బీర్కూర్ మండలాలకు చెందిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండలాల వారీగా లబ్ధిదారుల వివరాలు ఇలా ఉన్నాయి. బాన్సు వాడ గ్రామీణ మండలం - 54 మందికి రూ.54,06,264, బాన్సువాడ పట్టణం లో 30 మందికి రూ.30,03,480,నసురుల్లాబాద్ మండలం - 74 మందికి రూ.74,08,584, బీర్కూర్ మండలం,20 మందికి రూ.20,02,320 విలువ గల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండలాలు, నసురు ల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు హాజరయ్యారు.

# పలు గ్రామాల్లో కామ దహనం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పడగల్ అంక్సాపూర్ పోచంపల్లి తదితర గ్రామాలలో కామ దహనాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనధికాలంగా హోలీ పండుగకు రెండు రోజుల ముందే ముందే కామ దహనాన్ని గ్రామాలలో నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం అని తెలిపారు. హోలీ పండుగ భాగంగా ఒకరోజు ముందు జరుపు జరుపుకునేది ఈ కామ దహనం. మనిషిలో ఉండే రాగద్వేషాలను దహనం చేసుకొని ఉన్నతమైన ఆధ్యాత్మిక స్థితిని చేరుకోవాలని అంతరార్థం దీని వెనుక ఉంది. శివుడు తపో భంగము చేసిన మన్మధుడిని శివుడు తన మూడో కన్నుతో దహనం చేస్తాడు. తర్వాత రతీదేవి వేడుకోలుతో మన్మధుడిని తిరిగి బ్రతికిస్తాడు. ఇది శారీరక కామం కంటే ఆధ్యాత్మిక ప్రేమ గొప్పదని తెలియజేస్తుంది. హోలీ దహనం ప్రహ్లాదుడి మరణానికి కూడా సంబంధించినది ఇది చెడు పై భక్త ప్రహ్లాదుడు సాధించిన విజయానికి గుర్తు అంతేకాకుండా పాత పనికిరాని వస్తువులను మంటల్లో వేసి కాల్చడం ద్వారా మనిషి తనలోని నెగటివ్ ఆలోచనలను వదిలేసి కొత్త ఉత్సాహంతో స్వచ్ఛమైన మనసుతో హోలీ పండుగను జరుపుకోవడానికి సూచిస్తుంది. కామ దహనం రాత్రి వీధి మధ్యలో లేదా ఇంటి ముందు మంటలు వేసి ఆ మంటలు చెట్టు తిరుగుతూ పూజలను చేయడం అనాదిగా వస్తున్న ఆచారం.



# స్వార్థం వీడి ప్రజా సేవ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న వారిని ఆదుకునే అవకాశం ప్రజాప్రతినిధులుగా తమకు వస్తుంద ని, కాంగ్రెస్ పార్టీ అండతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేష్ గౌడ్ షబ్బీర్ అలీ సహకారంతో మేయర్ మున్సిపల్ చైర్మన్ పదవులు వచ్చాయ న్నారు. పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. ముదిరాజులను బీసీ డీ నుండి ఏ గ్రూపు ఏ గ్రూపులోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య గృహిణి అయి న తనకు కీలకమైన ముఖ్యమైన నిజామాబాద్ మేయర్ పదవి దొరకడం సంతోషంగా ఉందన్నా రు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తామన్నారు. స్వార్థం లేకుండా సేవలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్యులకు గృహిణులకు కీలక పదవులు దొరకడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ నీ నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్ అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహిస్తానన్నారు. నిజామాబాద్ మేయర్ పేరు తన పేరు ఉమారాణి కావడం, ఇద్దరం నిజామాబాద్ కు కామారెడ్డికి ప్రథమ పౌరురాలు కావడం యాదృచ్ఛిక మన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మేయర్ చైర్ పర్సన్ పదవులు పొందడం సంతోషమని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి అన్నారు. కామారెడ్డి పట్టణాన్ని కులమతాలకతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. విద్యతో జాతి అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షులు మహేష్ గౌడ్ అడ్వైజర్ షబ్బీర్ ల సహకారంతో తమకు పదవులు కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ముదిరాజులలో సంఘటితం, ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. అత్యధిక ముదిరాజులు పేదలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. నిజామాబాద్ మేయర్ ఉమారాణి రమేష్, నిజామాబాద్ కార్పొరేటర్ మటము పవన్, కామారెడ్డి ఏడుగురు కౌన్సిలర్లు పిట్ల వేణుగోపాల్, గేరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాళ్ల రాజమణి గణేష్, దాకి అరవింద్, సునుగురి భాను ప్రకాశ్, బాన్సువాడ కౌన్సిలర్ లింగమేశ్వర్, ఎల్లారెడ్డి కౌన్సిలర్ దుంపల మంజుల శంకర్ లకు కామారెడ్డి పట్టణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మూడు ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్, నీలకంఠం జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బట్టు విట్టల్, పట్టణ అధ్యక్షులు కాళ్ల గంగారాజు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ముదిరాజ్ సంఘ నాయకులు పిల్లి మల్లేష్, చింతల రమేష్, గోలివాడ శంకర్, గోలివాడ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడి వద్దకే చేరి ఎఫ్ఐఆర్ నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రికి చేరుకుని ఫిర్యాదులు స్వీకరించి, అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందజేస్తున్నారు. తాజా ఘటనల వివరాలు గాంధీనగర్ కాలనీలో దొంగతనం -- సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు పిర్యాది బుజ్జి స్వామి (తండ్రి: దేవయ్య) , తేది 28.02.2026 సాయంత్రం సుమారు 7:00 గంటలకు తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి మాచారెడ్డికి ఫంక్షన్ నిమిత్తం వెళ్లి, ఈరోజు ఉదయం సుమారు 8:00 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టబడినట్లు గమనించారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా ఉండగా, బీరువాలో దాచిన సుమారు రెండు తులాల బంగారం మరియు కొంత నగదు గుర్తు తెలియని దుండగులు దొంగతనం చేసినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని, బాధితుడి ఫిర్యాదును అక్కడికక్కడే స్వీకరించి, సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్‌లో భాగంగా సంఘటన స్థలంలోనే ఖీ×= నమోదు చేసి, ఖీ×= కాపీని బాధితుడికి అందజేశారు. వేల్పుగొండ గ్రామంలో ప్రమాదంఆస్పత్రిలోనే ఎఫ్ఐఆర్ నమోదు తేది 28.02.2026 నాడు వేల్పుగొండ గ్రామానికి చెందిన మొగుళ్ళ చిన్న బాలరాజు (58) గారు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై బయలుదేరిన సమయంలో, సమీపంలో నిర్లక్ష్యంగా తాళం చెవి ఉంచి నిలిపిన ట్రాక్టర్‌ను ఒక చిన్న బాలుడు స్టార్ట్ చేయడంతో ట్రాక్టర్ వెనుకకు కదిలి ఆయనపైకి వెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిన్న బాలరాజు కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 2:30 గంటలకు మృతి చెందారు. సమాచారం అందుకున్న మాచారెడ్డి ఎస్సై ఆస్పత్రికి చేరుకుని, మృతుని భార్య నుండి ఫిర్యాదు స్వీకరించి, అక్కడికక్కడే కేసు నమోదు చేసి, ఖీ×= కాపీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**ప్రజలకు అండగా నిలుస్తున్న పోలీస్ శాఖ**

బాధలో ఉన్న సమయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం చాలా మందికి కష్టసాధ్యం అవుతుంది. అలాంటి సందర్భాల్లో పోలీసులు స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించడం, అక్కడికక్కడే కేసు నమోదు చేయడం వల్ల బాధితులకు తక్షణ న్యాయం ప్రారంభమైన భావన కలుగుతోంది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు అసహాయ స్థితిలో ఉన్నవారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా మారింది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాలతో అమలవుతున్న ఈ విధానం ప్రజలలో పోలీసులపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తోంది. "బాధితుడు ఎక్కడ ఉన్నా... పోలీస్ సహాయం అక్కడికే చేరాలి" అనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా పోలీసులు ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

## సైనిక్‌లో మెరిసిన సన్‌షైన్ ఆణిముత్యాలు...

**సూర్య బాన్సువాడ రూరల్.**




బాన్సువాడ పట్టణంలోని సన్ షైన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులు సైనిక్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థుల్లో 20 మంది సైనిక పాఠశాలలో ప్రవే శానికి అర్హత సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినం దించారు. ఎలాంటి ప్రత్యేక శిక్షణ లేకుండానే విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కృషితో ఈ ఫలితాన్ని సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. సాధారణంగా సైనిక్ పాఠశాలలో ప్రవేశం పొందేందుకు శిక్షణా కేంద్రాలకు వెళ్లి ఎంతో శ్రమించాల్సి వస్తుందని, అలాంటిది పాఠశాల ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే ఈ విజయాన్ని సాధించడం గొప్ప విషయమని పలువురు అభిప్రాయపడ్డారు. సైనిక్ అర్హత సాధిం చిన విద్యార్థు లకు పాఠశాల యాజమాన్యం ప్రత్యే కంగా అభినందనలు తెలియజేసింది పట్టణంలో అనతి కాలంలోనే మంచి పేరు ప్రతిష్ఠలు సంపా దించిన ఈ పాఠశాల భవిష్యత్తులోనూ విద్యా ర్థులను క్రమశిక్షణతో అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని ఉపాధ్యాయులు తెలిపారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రం లోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ తెలిపారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్లు పంచుకొని పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబ నుండి గొప్ప చదువులు చదువుకుని ప్రపంచ స్థాయిలో శాస్త్రవేత్తగా ఎదిగిన దేశానికి సేవ చేయాలనే దృక్ప థంతో తాను పుట్టిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వెనుకాడని వ్యక్తి పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సుమారు 200 కు పైగా వాటర్ ప్లాంట్ నిర్మాణం,కుట్టు మిషన్లు,విద్యార్థుల చదువుల నిమిత్తం పాఠశాలలకు బెంచీలు,దేవాలయాల నిర్మాణానికి నిధులు డొనేట్ చేసిన గొప్ప మనసున్న వ్యక్తి పైడి ఎల్లారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల, గ్రామాల మధ్య చిచ్చు

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారని రెంజల్ రైతులు వాపోయారు. కొన్ని గంటలపాటు ఇరు గ్రామాల రైతుల మధ్య చిచ్చు కొనసాగిందని సమాచారం. ఆన్లైన్ విధానంలో మం డల పరిధిలో ఎక్కడైనా యూరియాను తీసుకోవచ్చని అధికారులు చెబు తున్నారని, కొందరు నచ్చజెప్పడంతో దుప్పల్లి రైతులు శాంతించి, రెంజల్ రైతులకు యూరియాను అందించినట్లు సొసైటీ కార్యదర్శి తెలి పారు. యూరియా ఆన్లైన్ విధానంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయని, పాత పద్ధతిలోనే యూరియాను అందించాలని రైతులు కోరుతున్నారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారాన్ని కోసం బోర్లు మరమ్మత్తులు

**సూర్య రెంజల్**



రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకై బోర్లను మరమ్మత్తు చేయించి నట్లు సర్పంచ్ అత్తర్ మొహీనుద్దీన్ తెలిపారు. రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామపంచాయతీ పరిధిలో పళ్ళు వార్డులలో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్రాగినీటి ఇబ్బంది రాకుండా ఉండేంద్నుకై ముందస్తుగా బోర్లను మరమ్మత్తులు చేపించినట్లు సర్పంచ్ తెలిపారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి సమస్య ప్రజలకు తలెత్తకుండా ఉండేందుకై పంచాయతీ నిధుల చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

## బాల్కొండ గ్రంథపాలకురాలిగా వరలక్ష్మి

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో గల గ్రంథాలయానికి నూతన కేంద్ర పాలకురాలిగా వరలక్ష్మి ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన గ్రంథపాలకుడు స్వామి ఆర్మూర్ గ్రంథాలయానికి బదిలీపై వెళ్లారు. ఆర్మూర్ నుండి బాల్కొండ కు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. నూతన గంధపాలకు రాలికి గ్రంథాలయంలోని బుక్స్, రికార్డ్స్,ఫర్నిచర్ ను అప్పగించారు.

## శాంభవి హై స్కూల్ బాల్కొండ విద్యార్థుల ప్రతిభ

**సూర్య బాల్కొండ**




విశ్వం ఏడుటెక్ స్పెల్లింగ్ బి స్టేట్ లెవెల్ కాంపిటీషన్ రైజింగ్ స్పెల్లింగ్ బి స్టార్స్.లో 1 క్లాస్ ఆర్ .రియాన్షి2 క్లాస్ ఎం .అభినందన్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో పాల్గొనడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రతి విద్యార్థులందరికీ సర్టిఫికెట్ మరియు ట్రోఫీ ఇవ్వడం జరిగినది. విద్యార్థులలో ఇంగ్లీష్ పట్ల అవగాహన సృజనాత్మకత వెలికి తీయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం. పదాలను (వర్డ్స ) ఎలా పలకాలో పిల్లలకు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రియాన్షి, అభినందన్ విద్యార్థులను మధుసూదన్ రాజు బొట్ల చైర్మన్, రవిన్ ప్రసాద్ బొట్ల కరస్పాండెంట్ అభినందించరు

## ఆత్మీయత అనుబంధం కలిస్తేనే స్నేహం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం పడగల్ గ్రామ ఉన్నత పాఠశాలలో 1994 - 95 సంవత్సరానికి గాను పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మీయత అనుబంధం కలిస్తేనే స్నేహం అనేది ఉంటుందని అన్నారు. 30 సంవత్సరాల అనంతరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదువుతున్న సమయంలో జరిగిన ఎన్నో సంఘటనలను గుర్తు చేసుకుంటూ నెమరు వేసుకున్నరూ. ఒకరినొకరు కష్టనష్టాలను పంచుకుంటూ తమ మంచి చెడులను తెలుసుకున్నారు. అనంతరం భోజన కార్యక్రమాలను నిర్వహించుకొని సరదాగా గడిపారు.



## ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అసువులు బాసిన అమరులకు
# జోహార్లు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో గల ఎస్సీ కమ్యూనిటీ హాలు వద్ద ఆదివారం ఎస్సీ వర్గీకరణ సాధన కోసంఅసువులు బాసిన అమరవీరులకుజోహార్లు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు మాదిగ మాట్లాడుతూ తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా 12





మంది ప్రాణాలు కోల్పోయి వాళ్ల జీవితాలను త్యాగం చేశారని ఎస్సీ వర్గీకరణమే వారు ఆశించినట్లు సాధించుకోవడం జరిగిందని 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిస్థాపించి అప్పటినుండి మంద కృష్ణ గారి ఆదేశాల మేరకు ప్రాణాలను లెక్కచేయకుండా వర్గీకరణ సాధించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడినారు కానీ వర్గీకరణ సాధించుకున్న తర్వాత అమరులైనటువంటి మీరు లేకపోవడం మాకు ఎంతో బాధాకరం అని అన్నారు , మీ త్యాగాలు వృధా పోవని మేమందరం సైతం మీ అడుగుజాడల్లో నడుస్తామనీతెలిపారు ఈ కార్యక్రమంలో కంది పద్మారావు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మార్పీఎస్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు శివ నంద మాదిగ తొంట సాయిలు మాదిగ నాగరెడ్డిపేట మండల అధ్యక్షులు గుంటి గారి భూమేష్ సత్తి గారి రమేష్ పాల్గొన్నారు.

## క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్నిస్తాయి

**సూర్య- బిక్కనూర్**



క్రీడలు శారీరకంగా, మానసికంగా ఉల్లాసాన్ని ఇస్తాయని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో టి పి ఎల్ క్రికెట్ పోటీలను టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ధిరాములు, గ్రామ పాలకవర్గ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు

## హుల్ సంఘం కు సెలెక్ట్ అయిన వినోద్ కుమార్ నాయక్

**సూర్య రాజంపేట**



భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన హుల్ సంఘం ఏర్పాటు చేసిన మొదటి బ్యాచ్ కి కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు రాజంపేట మండల వాసి వినోద్ కుమార్ ఎంపిక అయినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు భారతదేశంలోని మొదటిసారిగా ఈ సంఘం ఏర్పాటు అవ్వడం అందులో తనకు అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని వినోద్ కుమార్ అన్నారు మహారాష్ట్రలోని సేవాగ్రంలో జరిగే ఈ ఐదు రోజుల శిక్షణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా ముఖ్యమైనదని రాజకీయంగా చాలా ఉపయోగకర ంగా ఉంటుందని వారు అన్నారు ఈ సంఘానికి దేశంలో ఉన్న ప్రతి రాష్ట్రం నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన నాయకులు శిక్షణలో పాల్గొననున్నారని వారు అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి నీ పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని గండి మాసానిపేట్ వాస్తవ్యుడైన కాంగ్రెస్ కార్యకర్త మోహిజ్ గత నెల 27 న బైక్ యాక్సిడెంట్ జరిగి తీవ్రమైనా గాయాలకు గురి కాగా గాయపడిన వ్యక్తి హుటాహుటినా హైదరాబాద్ జిమ్ కేర్ ఆసుపత్రికి తరలించగా చికిత్సలు పొందు పొందుతున్నట్లు తెలుసుకొని ఆదివారం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ జిమ్ కేర్ ఆస్పత్రికి చేరుకొని గాయపడిన మోయిజ్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని అక్కడి వైద్యులతో మాట్లాడి మెరుగైనా వైద్యం అందించాలని కోరారు.

## సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామంలో ఘనంగా ఊర పండుగ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామంలో ఆదివారం ఊర పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అందం గా అలంకరించిన బోనాలను ముత్యాలమ్మ,నల్ల పోచమ్మ గ్రామ దేవతలకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనగామ రాణి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుల రద్దీ

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం సెలవుదినం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చారు. కామారెడ్డి, నిజామాబాద్, హైదరాబాద్, సిద్దిపేట్, సిరిసిల్ల తదితర జిల్లాల నుండి తండోపతండాలుగా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో గండదీపాలు వెలిగించడం, ఒడిబియాలు సమర్పించడం, పుట్టువెంట్రుకలు ఇవ్వడం, వాహన పూజలు నిర్వహించడం వంటి మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## స్నేహబంధం ఉన్నతమైనది

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**- సిల్వర్ జూబ్లీ వేడుకలు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2000 -2002 లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఉన్నతమైనదని,స్నేహితులు ఒకరికొకరు సహకరించుకొని ముందుకు వెళ్లడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు సహకరించడానికి ముందుకు వచ్చిన వసీం, నాగరాజు లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఇన్ని రోజుల తర్వాత స్నేహితులు అందరూ ఒకే దగ్గర కలవడం మర్చిపోని అనుభూతులను కలిగించమని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండి ప్రభాకర్,డాక్టర్ బాలు,రేవెల్లి శ్రీనివాస్,మాదూరి శ్రీనివాస్,ఆనంద్, నవీన్, శ్రీకాంత్ సాయిలు,పులి సుధాకర్,జానకి రామ్,సుధ,భవాని,సుమలత లతో పాటు మిత్ర బృందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వేల్పూర్**



పడగల్ ఉన్నత పాఠశాలలో 2006 – 2007 సంవత్సరానికి చెందిన10వ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి వారి కృతజ్ఞతలు చాటుకున్నారు. పాఠశాలలో చదివిన సమయంలో చేసిన అల్లరిని చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటూ సంబరంగా గడిపారు. స్నేహం అనేది ఎంతో గాఢమైన బంధానికి సంబంధించినదని జీవించి ఉన్నంతవరకు వరకు స్నేహం కలకాలం కొనసాగుతుందని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్లో భోజన కార్యక్రమాలు నిర్వహించుకొని వారి కుటుంబ సభ్యుల పరిచయాలను చేసుకున్నారు.

## పరుగు పందెం పోటీలలో బస్వాపూర్ వాసి ప్రతిభ

**సూర్య- బిక్కనూర్**



కర్ణాటక పోలీసుల ఆధ్వర్యంలో బెంగుళూరు నగరంలో ఆదివారం నిర్వహించిన 10 కిలోమీటర్ ల పరుగు పందెంలో బిక్కనూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన షాదుల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ఉత్తమ ప్రతిభ సాధించిన షాదుల్లా అక్టోబర్ నెలలో ఢిల్లీ లోజరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షాదుల్లా ను గ్రామస్తులు అభినందించారు.

## బాల్కొండ ఖాజీ గా ఫైజ్ మొయుద్దిన్ నియామకం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ ఖాజీ ( వివాహ పురోహితుడు) గా ఫైజ్ మహియుద్దీన్ అన్నారి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాల్కొండ మండల కేంద్రంలోని ఆయన కార్యాలయంలో ఆదివారం ఆయన వివరాలు వెల్లడించారు. బాల్కొండ, ఆర్మూర్, మోర్తాడ్, కమ్మరపల్లి, ఇజ్రాన్ పెల్లి, ఆలూరు, నందిపేట్, డొంకేశ్వర్, ముప్కాల్, మెండోరా, ఎర్గట్ల, వేల్పూర్ మండలాల పరిధిలో తనకు పెళ్లిళ్లు చేసే అధికారం ఉత్తర్వుల్లో ఉందని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి సుమారు 80 సంవత్సరాల పాటు ఈ ప్రాంతంలో ఖాజీ గా విశేష సేవలు అందించాలని ఫైజ్ మోయుద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా బాల్కొండ నూతన ఖాజీ ని బాల్కొండ మర్కస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మజారుద్దీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు షాహిద్, మైనార్టీ నాయకులు షేక్ వహాబ్,యునుస్, సయ్యద్ రియాజ్, ఇమ్రాన్, సయ్యద్ సంసుద్దీన్ తదితరులు అభినందించారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష మార్చ్ 10 వరకు పొడిగింపు

**- ప్రిన్సిపల్ గాంధీ**

**సూర్య ఎల్లారెడ్డి**



తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష కు అప్లై చేసుకోవడానికి చివరి తేదీని 10 మార్చ్ 2026 వరకు పెంచడం పొడిగించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఇంకా ఎవరైనా అప్లికేషన్ చేసుకోలేక పోయినట్లయితే త్వరగా చేసుకోవాల్సిందిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు అప్లికేషన్ చేసుకోవడానికి వెబ్సైట్ టి జి ఎం ఎస్ ఎస్సీ, తెలంగాణ. గవర్నమెంట్ ఎస్సీ, ఎస్టీ ,బీసీ, సీడబ్ల్యూ పిహెచ్సి విద్యార్థులకు పరీక్ష ఫీజు 125 రూపాయలుగా , ఓసి విద్యార్థులకు 200 రూపాయలు పరీక్ష రుసుము చెల్లించాలనీ అన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**సూర్య బీబీపేట**

మండలం లోని తుజాల్ పూర్ గ్రామం లో హైందవ సేన ఆధ్వర్యంలో ప్రయాణ ప్రాంగణ ఆవరణలో గ్రామ సర్పంచి తలారి ప్రవీణ-శ్రీనివాస్ చేతుల మీదుగా చలివేంద్రశీ ను ప్రారంభించారు. సామాజిక సేవలు చేయాలనే లక్ష్యంతో ఇటీవలే ఏర్పాటు చేసిన హైందవ సేన సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇటికల సూర్యశీ, గుడ్ల ఆంజనేయులు, నాయకులు స్వామి గౌడ్, పర్శరాములు, రమేష్ గౌడ్, హైందవ సేన సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి సముచిత స్థానం దక్కేనా?..

- "25 ఏళ్లు"గా కాంగ్రెస్ పార్టీలో "సేవలు"..
- "కార్యకర్త" నుండి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎదిగిన "సత్య ప్రసన్న రెడ్డి"

**సూర్య రామడుగు**

కాంగ్రెస్ పార్టీ 2023 డిసెంబర్లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన ఏదాది తర్వాత కొన్ని శాఖలలో మాత్రమే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. మిగిలిన వాటిని భర్తీ చేయలేదు. కాగా కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికినామినేటెడ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ కర్గే కేసి వేణుగోపాల్ సీఎం రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 15 వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని హై కమాండ్ ఆదేశించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమైన మంత్రులు నాయకులతో సమావేశంలో చర్చించి నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసే ప్రక్రియలు వేగవంతం చేశారు. సామాన్య కార్యకర్త నుండి నేడు జిల్లా మహిళా





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో 25 ఏళ్లుగా విశేషంగాసేవలు చేస్తూనే ఉన్నారు. 2002లో కాంగ్రెస్ పార్టీలో యూత్ సభ్యత్వం పొందారు. తదనంతరం గ్రామ ఎంపీటీసీ 1 గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎంపీటీసీగా గెలుపొందింది. స్వతంత్ర ఎంపీటీసీ ల ఫోరం ఏర్పాటు చేసి మండలంలో సమస్యలపై పోరాడారు. 2019లో గోపాల్ రావు పేటసర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. 2019-24 కాలంలో సర్పంచ్ గా విధులు నిర్వర్తించారు. 2020-21లో పంచాయతీరాజ్ సంఘటనగా విధులు నిర్వర్తించారు. 2021లో కాంగ్రెస్ పార్టీలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికై రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికలలో విస్తృతంగా ప్రచారం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఎంపీటీసీల ఫోరం విపక్షాల సంఘం ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీల సభ్యులతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై సమస్యలపై ఎక్కుపెట్టి ఉద్యమం చేపట్టింది. కరీంనగర్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో సర్పంచ్ ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచి 313 మంది సర్పంచ్ సభ్యులలో ఒక్కరే మహిళా ప్రజాప్రతినిధిగా కాంగ్రెస్ పార్టీలో విస్తృతంగా పనిచేశారు. ఎంపీటీసీగా ఉన్న కాలంలో సర్వసభ్య సమావేశాలలో కర్ర సత్య ప్రసన్నారెడ్డి అప్పటి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభను సమస్యలపై సంధించి ఉక్కిరిబిక్కి చేశారు.. పదేళ్ల బిఆర్ ఎస్ కాలంలో మహిళా ప్రజా ప్రతినిధిగా ఉండి సమస్యలపై ఎక్కుపెట్టి అటు అధికారులను ఇటు ప్రజా ప్రతినిధులను సైతం కర్ర సత్య ప్రసన్నారెడ్డి ఎప్పటికప్పుడు సమస్యలను సంధిస్తూ వణుకు పుట్టించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా మండల కమిటీలను కరీంనగర్ జిల్లాలో పూర్తిస్థాయిలో నియమించి మహిళలను ఉత్తేజపరిచారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఓ సామాన్య కార్యకర్త నుండి 25 ఏళ్లుగా పార్టీకి విశేషంగా సేవలు చేస్తున్న కర్ర సత్య ప్రసన్నా రెడ్డికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్ట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటీలు కార్యకర్తలు ప్రజలు కోరుతున్నారు.

# పేదల సొంతింటి కలకు శ్రీకారం

- కోనరావుపేటలో గృహప్రవేశాల సందడి

**సూర్య కోనరావుపేట**

పేదల సొంతింటి కలలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. కోనరావుపేట మండలంలోని మర్తన్నపేట, మల్కాపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మామిడిపల్లి గ్రామంలో చిన్నన్న పెద్దన్న మల్లికార్జున స్వామి వారి కళ్యాణం సందర్భంగా నిర్వహించిన నల్ల పోచమ్మ బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడిన ఆది శ్రీనివాస్, పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం



అందిస్తున్నామని, నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. స్థలం లేని వారికి కూడా ఇళ్లు మంజూరు చేసే చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ సహా పలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్త ఇళ్లు పొందిన లబ్ధిదారులు తమ సొంతింటి కల నెరవేరడంతో ఆనందం వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలంలో జరిగిన ఈ గృహప్రవేశాలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, ప్యాక్స్ మాజీ చైర్మన్ బండ నర్సయ్య, మాజీ జడ్పీటిసి గొట్టె రుక్మిణి, సర్పంచులు దీప, దేవరాజు, వన్నాల లక్ష్మారెడ్డి, కాశీరాం, మార్కెట్ డైరెక్టర్లు గొట్టిపర్తి లత, వెంగళి వెంకన్న, అజీమ్ పాషా, నాయకులు బైరగోని నందు గౌడ్, కర్రోళ్ల భాస్కర్, కచ్చకాయల బాలరాజు, ఐదరి శ్రీనివాస్, బొర్ర రవీందర్, కుంట శ్రీనివాస్, అతికం శ్రీనివాస్, కార్తిక్ గౌడ్, వినయ్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ వైస్ చైర్మన్ కుంట పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

- ఎస్సీ వర్గీకరణ సాధనలో అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

**సూర్య కోనరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ కోనరావుపేట గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లె బాబు మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ, మండల అధ్యక్షుడు రాజశేఖర్ మాదిగ తదితర నాయకులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల పాటు సాగిన పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగం వలననే వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 1న తెలుగు రాష్ట్రాల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా వారి త్యాగాన్ని స్మరించుకుంటున్నామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన దీర్ఘకాల ఉద్యమం ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నామని నాయకులు గుర్తుచేశారు. అమరవీరుల ఆశయ సాధన కోసం మరింత కట్టుదిట్టంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమం ముగింపులో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ కుల సంఘం పెద్దలు, కార్యకర్తలు పాల్గొని అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# సమయపాలనను తప్పకుండా పాటించాలి

**సూర్య రెంజల్**



అంగన్వాడి కార్యకర్తలు సమయపాలనను తప్పకుండా పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. రెంజల్ మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తల సెక్టార్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అంగన్వాడి కార్యకర్తలు అందరూ సమయపాలన పాటించాలని, మెనూ ప్రకారం వంట చేయాలని తెలిపారు. ప్రతి నెల ఐదవ తేదీ లోపు పిల్లలకు బరువులు తీసి, బరువు తక్కువగా ఉన్న పిల్లలను పీహెచ్సీ కి రిఫర్ చేయాలన్నారు. బాల అమృతం, గుడ్లు పంపిణీ చేయాలని, ప్రతి ఒక్కరూ ఫోన్లో రెండు యాప్ లలో ఎన్ హెచ్ టి ఎస్ మరి యు పోషణ ట్రాకర్ లో ప్రతిరోజు పిల్లల మరియు గర్భిణీ, బాలింతల హాజరు నమోదు ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవాని పేటలో ముగిసిన ఎల్లమ్మ ఉత్సవాలు

-మారు నైవేద్యం సమర్పించిన ఆలయ కమిటీ, గీత పారిశ్రామిక సంఘం ప్రతినిధులు

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవాని పేటలో ఆదివారం ఎల్లమ్మ అమ్మవారికి మారు నైవేద్యాన్ని ఆలయ కమిటీ ప్రతి నిధులతో పాటు, గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు పాల్గొని సమర్పించారు. కళాకారులు ఎల్లమ్మ ఆలయం ముందు పట్నం వేసి మారు నైవేద్యం ఒగ్గు కథ తో ఎల్లమ్మకు సమర్పించారు. గత వారం రోజులుగా ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు ఇంటికొక బోనాన్ని ఎల్లమ్మకు ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణుక మాత ఎల్లమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు అధ్యక్షులు, అక్కల మల్ల గౌడ్, ఉపాధ్యక్షులు సూరన్న గారి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అక్కల శేఖర్ గౌడ్, కోశాధికారి ఆశన్న గారి బాలరాజు గౌడ్, పెద్దస్వామి గౌడ్, చిన్న స్వామి గౌడ్, మహేందర్ గౌడ్, గౌడ సంఘం, గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు చంద్రం గౌడ్, కర్రోల్ల రాజా గౌడ్, నారా గౌడ్, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపేట యువకుడికి రాష్ట్ర స్థాయి 'గోల్డెన్ నంది' అవార్డ్

- సామాజిక సేవకు అరుదైన గుర్తింపు
- మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన డాక్టర్ కర్నాల అనిల్ కుమార్ ముదిరాజ్ సామాజిక సేవలో తనదైన ముద్రవేసి రాష్ట్ర స్థాయి "గోల్డెన్ నంది అవార్డు-2026"ను అందుకున్నారు. మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవార్డు ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియం భాస్కర ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్నందుకు అనిల్ కుమార్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. ఉగాది పురస్కారాల వేడుకలో భాగంగా మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ ఆయనకు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ,... తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా మరింత అంకితభావంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్ర స్థాయిలో గౌరవం పొందడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

